వాన చినుకులు ఇట్టా తడిపితే ఎట్టాగ ఆగుతుంది వయసే..

నీటి చురకలు అట్టా తగిలితే ఎట్టాగ లొంగుతుంది సొగసే..

ఆగవమ్మొ అమ్మో ఎంత దురుసే ..అరె అబ్బాయంటే అంత అలుసే

నీకు కళ్లేలు వేసి ఇక అల్లడించాలని వచ్చా వచ్చా వచ్చా అన్నీ తెలిసే..|| వాన చినుకులు ||

నీ వలన తడిసా..నీ వలనా చలిలో చిందేశా..ఎందుకనో తెలుసా..నువ్వు చనువిస్తావని ఆశ

జారుపైటని గొడుగుగ చేసానోయ్ ..అరె  ఊపిరితో చలి కాసానోయ్

హే..ఇంతకన్నా ఇవ్వదగ్గ ఎంతదైన ఇక్కడుంటే తప్పకుండ ఇచ్చి తీరుతా చెబితే.. || వాన చినుకులు ||

సిగ్గులతో మెరిశా..గుండె ఉరుములతో నిను పిలిచా ..

ముద్దులుగ కురిశా ఒళ్ళు హరివిల్లుగ వంచేసా

నీకు తొలకరి పులకలు మొదలైతే నా మనసుకి చిగురులు తొడిగాయే

నువ్వు కుండపోతలాగా వస్తే బిందె లాగా ఉన్న ఊహ పట్టుకున్న హాయికింక లేదు కొలతే

వాన చినుకులు ఇట్టా తడిపితే ఎట్టాగ ఆగుతుంది వయసే

నీటి చురకలు అట్టా తగిలితే ఎట్టాగ లొంగుతుంది సొగసే

ఆగవమ్మొ అమ్మో ఎంత దురుసే ..అరె అబ్బాయంటే అంత అలుసే

నీకు కళ్లేలు వేసి ఇక అల్లడించాలని వచ్చా వచ్చా వచ్చా అన్నీ తెలిసే

www.telugulyrics.org